వరంగల్ వాయిస్
www.warangalvoice.net
Evening Daily
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 74 బుధవారం | 13 సెప్టెంబర్ 2023 | పేజీలు : 08 | వెల రూ. 5

## అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు



5లో..

కేజీల్లో బంగారం, వజ్రాలు, ఆభరణాలు, నగదు స్వాధీనం

వివరాలు వెల్లడించిన సీపీ రంగనాథ్



# కాంగ్రెస్‌లో కస్సు..బుస్సు..







### పాత, కొత్త నేతల పంచాయితీ

- గెలుపు గుర్రాల పేరిట కొత్త వారికి పెద్దపీట
- ఇంతకాలం పార్టీని భుజాన మోసిన వారికి మొండిచేయి
- వర్గాలుగా విడిపోతున్న నేతలు
- అయోమయంలో కార్యకర్తలు
- అంతర్మథనంలో పార్టీ శ్రేణులు

కాంగ్రెస్‌లో అంతర్మథనం మొదలైంది.. గెలుపు గుర్రాల పేరిట గత పదేళ్లుగా పార్టీ కోసం పనిచేసిన వారిని కాకుండా ధన బలం ఉన్నవారికి, ఇతర పార్టీల నుంచి వచ్చినవారికి టికెట్ కేటాయించే అవకాశం ఉందన్న ప్రచారంతో సీనియర్ నేతలు రగిలిపోతున్నారు. పార్టీ కష్ట కాలంలో అండగా నిలిచిన వారిని కాదని పక్క పార్టీనుంచి వచ్చిన వారికి పెద్ద పీట వేయడంపై మండిపడుతున్నారు. ఇంత కాలం పార్టీ కోసం కష్టపడిన మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. దీంతో పాత, కొత్త నేతలు వర్గాలుగా విడిపోయి ప్రచారం నిర్వహించడంతో నియోజకవర్గాల్లో కొత్త పంచాయితీ మొదలైంది. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొనడంతో అధిష్ఠానంలో ఆందోళన వ్యక్తమవుతోంది.. కాగా పార్టీ కోసం పాదయాత్రలు చేసి ప్రజల్లో నిలిచిన నాయకులు ఇప్పుడు భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకునే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం. - వరంగల్ వాయిస్ ప్రత్యేక ప్రతినిధి

వివరాలు 2లో..





8లో

## రూ.4,500 కోట్లతో అభివృద్ధి

సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సూచనతో ముంపు నివారణ చర్యలు

మేయర్ గుండు సుధారాణి

సాదాసీదాగా బల్దియా కౌన్సిల్ సమావేశం

## అక్రమాలపై ఉన్న సోయి అభివృద్ధిపై లేదు



8లో

మేయర్, బీజేపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం

కౌన్సిల్ బహిష్కరణ, ధర్నా

# కాంగ్రెస్‌లో కస్సు.. బుస్సు



**పాత, కొత్త నేతల పంచాయితీ**

**గెలుపు గుర్రాల పేరిట కొత్త వారికి పెద్దపీట**

**ఇంతకాలం పార్టీని భుజాన మోసిన వారికి మొండిచేయి**

**వర్గాలుగా విడిపోతున్న నేతలు**

**అయోమయంలో కార్యకర్తలు**

**అంతర్మథనంలో పార్టీ శ్రేణులు**

**వరంగల్ వాయిస్ ప్రత్యేక ప్రతినిధి :** గెలుపే లక్ష్యంగా అధికార బీఆర్ఎస్‌తోపాటు కాంగ్రెస్, బీజేపీలు శక్తి మేరకు ప్రయత్నిస్తున్నాయి. బీఆర్ ఎస్ ఇప్పటికే నియోజకవర్గాల వారీగా అభ్యర్థులను ప్రకటించగా కాంగ్రెస్, బీజేపీలు ఆశావహుల నుంచి దరఖాస్తులు స్వీకరించాయి. అయితే కాంగ్రెస్ లో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. గత పదేళ్లుగా కష్ట నష్టాలకు ఓర్చి పార్టీ కోసం పనిచేసిన వారి సేవలను గుర్తించకుండా కొత్త వారిని భుజాన ఎత్తుకోవడాన్ని సీనియర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. గెలుపు గుర్రాల పేరిట డబ్బున్న కొత్త వారికి పెద్దపీట వేయడంపై వారు మండిపడుతున్నారు. ఇంత కాలం పార్టీ కోసం కష్టపడిన మా పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. దీంతో పాత, కొత్త నేతలు వర్గాలుగా విడిపోయి ప్రచారం నిర్వహించడం నియోజకవర్గాల్లో కొత్త పంచాయితీ తెరతీసింది. ముఖ్యంగా బీఆర్ ఎస్, బీజేపీకి చెందిన ముఖ్య నేతలను ఆకర్షించేలా కాంగ్రెస్ పార్టీ భారీ స్కెచ్ వేసినట్లు ప్రచారం సాగుతోంది.

## అంతటా ఇదే పరిస్థితి..

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆశావహుల్లో టెన్షన్ నెలకొంది. గతంలో పార్టీ కోసం పని చేసి, డబ్బులు ఖర్చు పెట్టి పార్టీని, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడినవారికి ఈ సారి టికెట్ పై మీ మాంస నెలకొంది. నియోజకవర్గాల్లో చాలా మంది టికెట్ పై ఆశతో పార్టీ అధికారంలో లేని సమయంలో కూడా కార్యకర్తలకు అండగా నిలుస్తూ వారి బరువు, బాధ్యతలను భుజాన ఎత్తుకున్నారు. ఇప్పటికే పార్టీ కోసం పెద్ద మొత్తంలో ఖర్చు చేసిన వారూ ఉన్నారు. కాని వారిని అధిష్ఠానం ఏమాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ పెద్దలు సీనియర్ నేతల ఆందోళనను పెద్దగా పట్టించుకోవడం లేదు. ఎన్నికల సమయంలో ప్రత్యర్థి అభ్యర్థిని మట్టి గరిపించే గట్స్ ఉన్న నేతలపైనే అధిష్ఠానం దృష్టి సారిస్తోంది.

## పలువురితో మంతనాలు..

వివిధ వృత్తుల్లో ఉంటూ ఆర్థికంగా, సామాజికంగా బలంగా ఉన్న వారిని తమవైపు తిప్పుకునే ప్రయత్నాన్ని కాంగ్రెస్ పార్టీ నేతలు గట్టిగానే చేస్తున్నారు. అందులో భాగంగా పలు నియోజకవర్గాల్లోని నేతలతో ఇప్పటికే మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం. ఇదే క్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంనుంచి బీజేపీ నేత ఎర్రబెల్లి ప్రదీప్ రావు గత రెండు నెలలుగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో టచ్ లో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. బీజేపీలో టికెట్ వచ్చే అవకాశం లేకపోవడంతో ఆయన ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఆయనకు ఇప్పుడున్న ఒకే ఒక ఆప్షన్ కాంగ్రెస్ పార్టీలో చేరి తూర్పు టికెట్ తెచ్చుకోవడం. అందుకోసమే కాంగ్రెస్ పెద్దలతో మంతనాలు సాగిస్తున్నట్లు సమాచారం.

## డబ్బున్న వారికి టికెట్..

ఎన్నో ఆశలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కంటికి రెప్పలా కాపాడిన నాయకులు అదిష్ఠానం నిర్ణయంతో కనుమరుగైపోయే ప్రమాదంలో పడ్డారు. పార్టీ మనుగడ కోసం పాటు పడిన వారంతా టికెట్ కోసం దరఖాస్తు చేసుకున్నా వారి అభ్యర్థనను అదిష్ఠానం పెద్దగా పట్టించుకోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుంచి హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి తనకే అదిష్ఠానం టికెట్ కేటాయిస్తుందన్న నమ్మకంతో ప్రచారం సాగిస్తుండగా మాజీ డీసీసీ ప్రెసిడెంట్ జంగా రాఘవరెడ్డి కూడా ఇదే నియోజవర్గంపై కన్నేసి తన ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇద్దరు వేర్వేరుగా పార్టీ కార్యాలయాలను ప్రారంభించి కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు. అదే విధంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంనుంచి మాజీ మంత్రి కొండా సురేఖ ఇప్పటికే డివిజన్లలో కలియ తిరుగుతూ ప్రచారం కొనసాగిస్తుండగా మాజీ మేయర్, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ డిప్యూటీ మేయర్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎంబాడి రవీందర్ కూడా ఇదే నియోజకవర్గంనుంచి టికెట్ కోసం దరఖాస్తు చేశారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న వర్ధన్నపేట నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బీజేపీలో చేరడంతో సమిండ్ల శ్రీనివాస్ నియోజకవర్గ ఇన్ చార్జిగా ఇంతకాలం అన్నీ తానై చూసుకున్నారు. అయితే మాజీ పోలీస్ కమిషనర్ కేఆర్.నాగరాజు రెండు నెలల క్రితం కాంగ్రెస్ లో చేసి వర్ధన్నపేట టికెట్ నాదే నంటూ ప్రచారం సాగిస్తున్నారు. పరకాల నియోజకవర్గం సీటు విషయంలో కొండా మురళితోపాటు గత ఎన్నికల్లో పోటీ చేసిన ఇనుగాల వెంకట్రామిరెడ్డి మధ్య పోటీ నడుస్తోంది. మానుకోటలో మాజీ ఎంపి బలరాం నాయక్, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు బెల్లయ్య నాయక్, డాక్టర్ మురళీ నయక్ ల మధ్య త్రిముఖ పోటీ సాగుతోంది. జనగామలో నువ్వా..నేనా అన్నట్లు మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మధ్య పోరు సాగుతోంది. డోర్నకల్ నుంచి డాక్టర్ రామచంద్రు నాయక్, నెహ్రూ నాయక్ పోటీ పడతుండగా స్టేషన్ ఘన్ పూర్ నుంచి సింగపురం ఇందిర, దొమ్మాటి సాంబయ్య, బొల్లెపెల్లి కృష్ణ టికెట్ ఆశిస్తూ దరఖాస్తు చేసుకున్నారు.

## సీనియర్లను కాదంటే కష్టమే..

అధికామే లక్ష్యంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్ పార్టీ అదిష్ఠానం ఆర్థిక స్థోమత కలిగి ఉండి స్థానికేతురులైన వారికి టికెట్ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఈక్రమంలో అసలైన పార్టీ నాయకులకు నష్టం జరిగే అవకాశం ఉంది. అంతేకాకుండా జంప్ జలానీలకు పెద్దపీట వేయడంతో వారు ఇంతకాలం పార్టీని భుజన మోసిన వారిని చిన్నచూపు చూసే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. పార్టీ కోసం సర్వం దారపోసిన వారిని అదిష్ఠానం గుర్తించాలని సూచిస్తున్నారు. కాదు..కూడదంటూ జంప్ జిలానీలకు టికెట్ కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలే వారికి బుద్ధి చెప్పాలన్న ఆలోచన చేస్తున్నారు.



# అన్యాయాలను ఎదిరించిన వారికి అండగా ఉంటాం

### కేయూ అకూట్ ప్రకటన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కాకతీయ యూనివర్సిటీలో వీసీ, రిజిస్ట్రార్ లు చేస్తున్న అక్రమాలను ప్రశ్నిస్తూ, గత వారం రోజుల నుంచి కేయూ ఎస్.డీ.ఎల్.సీ.యూ వద్ద దీక్ష చేస్తున్న విద్యార్థులకు అకూట్ మద్దతు ప్రకటించింది. బుధవారం దీక్షా శిబిరాన్ని వారు సందర్శించారు. ఈ సందర్భంగా అకూట్ అధ్యక్ష కార్యదర్శులు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డాక్టర్ మామిడాల ఇస్తారి మాట్లాడుతూ, కేయూ వీసీ, రిజిస్ట్రార్ లు విద్యార్థులను, టీచర్లను, నాన్ టీచింగ్ ఉద్యోగులను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అన్యాయాన్ని, అవినీతిని ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారన్నారు. పీ.ఎచ్.డీ అడ్మిషన్లలో అవకతవకలకు సంబంధిత డీన్లు, రిజిస్ట్రార్, వీసీ సమాధానం చెప్పాలన్నారు. ఇటువంటి అసమర్థ పాలనకు చరమ గీతం పాడాలన్నారు.

# అటకెక్కిన ప్రభుత్వ హామి

**పస్తులతో విద్యుత్ ఉద్యోగులు**

**రెండో రోజు కొనసాగుతున్న దీక్షలు**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** విద్యుత్ ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేస్తామన్న హామీ అటకెక్కడంతో అందులో పని చేస్తున్న అన్మెన్, స్పాట్ బిల్లర్, మీటర్ రీడర్స్, ఎస్ పీఎంలో పనిచేస్తున్న కార్మికులు పస్తులతో కాలం వెల్లదీయాల్సి వస్తుందనని సీఐటీయూ గౌరవ అధ్యక్షుడు జి.ప్రభాకర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాలు అమలు చేసి ఆదుకోవాలని కోరారు. విద్యుత్ ఉద్యోగులు చేస్తున్న రెండో రోజు దీక్షను కంపెనీ జాయింట్ సెక్రటరీ ఎల్.శ్రీనివాస్ తో కలిసి ప్రభాకర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఇటీవల విద్యుత్ సంస్థలోని అన్ని యూనియన్లు జాక్ గా ఏర్పడి రెండు నెలలుగా వివిధ దశల్లో చేసిన పోరాటాల్లో మేము భాగస్వాములయ్యామన్నారు. ఆగస్టులో జరిగిన అగ్రిమెంట్ లో అన్ని సంఘాల యూనియన్ నాయకులు నేతలు వాళ్ళ వేతనాలు పెంచుకొని మమ్మల్ని గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే సీఐటీయూ నాయకత్వంలో ఈ నెల 15న నిర్వహించనున్న చలో హైదరాబాద్ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ దీక్షలో బూర వరుణ్ రాజ్, తిరునహరి రంగనాథ స్వామి, ఊరటి కొంరెల్లి, ఎండి రఫీ, సీహెచ్ ఆలోచన, ఓదెల సంతోష్, అన్నం కరుణాకర్, జంగిలి రాజు, కొయ్యడ శివకుమార్, ప్రవీణ్, భాను ప్రకాష్ ,మణికుమార్, శరత్ పాల్గొన్నారు.



# ముగిసిన బ్యాడ్మింటన్ టోర్నమెంట్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 'ఇంజనీర్స్ డే'ను పురస్కరించుకొని మిషన్ భగీరథ శాఖ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని అన్ని విభాగాల అధికారులు బుధవారము హనుమకొండ పట్టణంలోని ఆఫీసర్ క్లబ్ లో బ్యాడ్మింటన్ టోర్నమెంటు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా సీఈ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ హాజరయ్యారు. ఇందులో మొత్తం 14 జట్లు పాల్గొనగా విన్నర్ గా మాణిక్యరావు-సందీప్ రెడ్డి నిలిచారు. రన్నర్ గా రాజు-వినీత్ విజయం సాధించారు. ఈ కార్యక్రమాన్ని సూపరింటెండెంట్ ఆఫ్ ఇంజనీర్ మల్లేశం, రామాంజనేయులు, డీఈలు శ్రీనివాస్, జీవన్, కరణ్, ఉప్పల్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా నిర్వహించారు. విజేతలకు ఈనెల 15న ఇంజనీర్స్ డే రోజున బహుమతులను అందజేయనున్నారు.

# ముచ్చటగా మూడోసారి..

**కొట్టుకు పోయిన మల్లారం చెక్ డ్యాం**
**అధికారుల అలసత్వం.. గుత్తేదారు నిర్లక్ష్యం**
**వేల కోట్ల ప్రజా ధనం నీటిపాలు**



**వరంగల్ వాయిస్, మల్హర్ :** భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం మల్లారం గ్రామ సమీపంలోని మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం వరుసగా మూడోసారి వర్షాలకు కొట్టుకు పోయింది. మానేరు నదిపై నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచాలనే ఉద్దేశ్యం తో ప్రభుత్వం మానేరు నదిపై 16 చెక్ డ్యాంలను నిర్మిస్తుంది. ఇందులో భాగంగా మల్లారం సమీపంలో నిర్మించిన చెక్ డ్యాం భారీ వర్షాలకు వరుసగా మూడోసారి కొట్టుకు పోయింది. దీంతో వేల కోట్ల ప్రజా ధనం వృథా అయింది. వర్షాకాలం మానేరు నదికి భారీ వరదలు వస్తాయని తెలిసిన అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోకుండా అలసత్వం వహించడంతో గుత్తేదారు నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో వారం రోజుల క్రితం కురిసిన వర్షాలకు భారీ వరద రావడంతో చెక్ డ్యాం నామ రూపాలు లేకుండా కొట్టుకు పోయింది. చెక్ డ్యాం కొట్టుకు పోవడంతో వరద రైతుల పొలాల నుంచి వెళ్లి పదుల ఎకరాల్లో రైతుల పంట పొలాలు నాశనమయ్యాయి. వరుసగా మూడవ సంవత్సరం చెక్ డ్యాం కొట్టుకు పోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెక్ డ్యాం నిర్మాణంలో నాణ్యత లోపం స్పష్టంగా కనిపిస్తుందని, ప్రతిసారి వర్షాలు వచ్చినప్పుడు మానేరు నదికి వరద రావడం చెక్ డ్యాం కొట్టుకు పోవడం, తాము పంట నష్ట పోవడం పరిపాటిగా మారిందని ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యత తో చెక్ డ్యాం నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా చెక్ డ్యాంకు ఇరువైపులా కరకట్ట నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



## కార్యకర్తలకు అండగా ఉంటా



**వరంగల్ వాయిస్, మరిపెడ :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై, మరిపెడ మున్సిపాలిటి పరిధిలోని సీతారాంపురం నుంచి సుమారు 200మంది మరిపెడ పట్టణంలోని నవీన్ రావు గెస్ట్ హౌజ్ లో కాంగ్రెస్ పార్టీని వీడి డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే రెడ్యానాయక్ గులాబీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉండడమే కాకుండా వారిని కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందన్నారు. వారి వెంట మహబూబాబాబ్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూర రవి, ఎంపీపీ గుగులోతు అరుణ రాంబాబు, వైస్ ఎంపీపీ గాదె అశోక్ రెడ్డి, మాజీ ఓడీసీఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తేజావత్ రవీందర్, బాలాజీ 3వ, 4వ వార్డు కౌన్సిలర్లు రేఖ లలిత వెంకటేశ్వర్లు, మాచర్ల స్రవంతి భద్రయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## బాంబు బ్లాస్ట్‌తో వ్యక్తి మృతి



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** కేసముద్రం మండలం అర్పణ పల్లి గ్రామ శివారు మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీలో బాంబు పేలుళ్లు జరుగగా ఒకరు అక్కడి కక్కడే మృతి చెందగా మరి కొందరికి తీవ్రగాయాలైన సంఘటన బుధవారం ఉదయం చోటు చేసుకుంది. అర్పణపల్లి శివారు మిడ్ వెస్ట్ గ్రానైట్ క్వారీలో గ్రామానికి చెందిన అమిర్ పాషా క్వారీలో జాకీ లేబర్ గా పనిచేస్తున్నాడు. నేపథ్యంలో బుధవారం ఉదయం క్వారీలో భారీ పేలుళ్లు జరగడంతో బండలకు జాకీ పెడుతున్న అమిర్ పాషా దేహం తునతునుకలై మృతి చెందాడు. కాగా సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గ్రామాల్లో కోతుల బెడద



**వరంగల్ వాయిస్, మల్హర్ :** మండలంలోని కుంభంపల్లి గ్రామంలో కోతులు భీభత్సం సృష్టిస్తున్నాయి. ప్రతి రోజు పదుల సంఖ్యలో కోతులు గ్రామాల్లోని ఇళ్లపైకి చేరి ఇంటి పైకప్పులను నాశనం చేయడమే కాకుండా ప్రజల పై దాడి చేసి భయబ్రాంతులకు గురి చేస్తున్నాయి. కొన్ని రోజులు క్రితం కుంభంపల్లి గ్రామానికి చెందిన కుంభం రాజమ్మ అనే మహిళపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. దీనికి తోడు కోతులు రైతుల కూరగాయల చేనులపై పడి కూరగాయలతో పాటు చెట్లను కూడా ధ్వంసం చేయడంతో తాము తీవ్రంగా నష్ట పోతున్నామని ఇప్పటికైనా అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది స్పందించి గ్రామాల్లో కోతుల బెడదని నివారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## గాయత్రిని అభినందించిన గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావు



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ప్రభుత్వ గురుకుల కళాశాలలో చదువుకొని నీట్ ర్యాంక్ సాధించి కన్వీనర్ కోటాలో ఎంబీబీఎస్ సీటు సాధించిన బీచ్ రాజ్ పల్లి గ్రామంలోని జరుపుల తండాకు చెందిన జరుపుల నెహ్రూ అరుణల కుమార్తె జరుపుల గాయత్రిని మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్బంగా నవీన్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు గిరిజన విద్యార్థులకు అందని ద్రాక్ష లా ఉన్న ఎంబీబీఎస్ విద్యను సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజ్ పెట్టి పేద విద్యార్దులు కూడా ఎంబీబీఎస్ చదివేలా అవకాశం కల్పించారన్నారు. యువతీ యువకులు అందరూ కృషి పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి పేరు తీసుకురావాలని అన్నారు. ఎంబీబీఎస్ సీటు సాధించిన గిరిజన బిడ్డ గాయత్రి గ్రామంలో చదువుకునే అందరికీ ఆదర్శం కావాలని, తన తరుపున చిరు కానుకగా రూ.5000 అందించారు.

## సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలి



**వరంగల్ వాయిస్, నెల్లికుదురు :** మండలంలోని వావిలాల గ్రామములోని రాజా తండాలో జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రు నాయక్, ఆలేరు క్లస్టర్ అగ్రికల్చర్ ఎక్స్ టెన్షన్ ఆఫీసర్ శిరీష పంట నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతేకాకుండా, అధిక పెస్టిసైడ్స్ ను వాడకుండా భాస్వరం, వర్మీ కంపోస్ట్, సేంద్రియ పద్ధతిలో సాగు చేయాలని సూచించారు. ఎప్పుడూ ఒకే రకమైన పంటలు కాకుండా ఆయిల్ పామ్ లాంటి అత్యధిక ఆదాయం గల పంటలను వేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సూచించారు. పురుగు మందుల ద్వారా కలిగే నష్టాలను, సేంద్రీయ పద్ధతిలో చేసే వ్యవసాయం ద్వారా కలిగే లాభాలను రైతులకు సూచించారు, సేంద్రీయ పద్ధతిలో అయితే పెట్టుబడి తక్కువగా ఉంటుందని,పండించే పంటలు కూడా నాణ్యమైన పంటలుగా ఉత్పత్తి చేయవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, వి.చందు, లకుపతి పాల్గొన్నారు.

# కల్యాణ లక్ష్మితో పేద కుటుంబాల్లో వెలుగులు

**ఎమ్మెల్యే రెడ్యానాయక్**



**వరంగల్ వాయిస్, మరిపెడ :** పేదింటి అడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యా నాయక్ అన్నారు. బుధవారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆడిటోరియంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు తో కలిసి డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, దంతాలపల్లి, సీరోల్, కురవి, చిన్నగూడూరు మండలాల 210మంది లబ్ధిదారులకు రెండుకోట్ల పది లక్షల ఇరవై నాలుగు వేల మూడు వందల అరవై వేల రూపాయల విలువ చేసే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం పేద ప్రజలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు, కేసీఆర్ కిట్, రైతు బంధు, రైతు బీమా, దళిత బంధు, బీసీ బంధు అమలు చేస్తుందని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, మున్సిపల్ చైర్మన్ సింధూర, వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రవీందర్, సుదర్శన్ రెడ్డి, మరిపెడ తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ కెలోతు ధన్ సింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేయూ రిజిస్ట్రార్‌ను, ఆదేశాలను బహిష్కరిస్తున్నాం

## కుర్సా అధ్యక్షుడు తాళ్లపెల్లి నరేష్




**వరంగల్ వాయిస్, కేయూ :** యూజీసీ నియమ నిబంధనలకు విరుద్ధంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పదవిలో కొనసాగుతున్న ఆంధ్ర పెట్టుబడిదారి దోపిడీ భావజాలం కలిగిన రిటైర్డ్ ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని, లేకపోతే రిజిస్ట్రార్ ను, ఆయన ఇచ్చే ఆదేశాలను మేమే బహిష్కరిస్తున్నామని కాకతీయ యూనివర్సిటీ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ (కుర్సా)అధ్యక్షుడు తాళ్లపల్లి నరేష్ గౌడ్ తెలిపారు. బుధవారం కాకతీయ యూనివర్సిటీలోని వివేకానంద రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్ లో స్కాలర్స్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుర్సా అధ్యక్షుడు నరేష్ గౌడ్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ టి.శ్రీనివాసరావు రిజిస్ట్రార్ గా అక్రమంగా పాలన పదవిలోకి వచ్చినప్పటి నుంచి అన్యాయం, అక్రమాలకు వ్యతిరేకంగా, న్యాయం కోసం ప్రశ్నిస్తూ ఉద్యమిస్తున్న యూనివర్సిటీ విద్యార్థి లోకాన్ని పోలీసులతో బెదిరిస్తూ, అనేక అక్రమ కేసులు నమోదు చేయిస్తూ విద్యార్థుల జీవితాలను నాశనం చేసే కుట్రలకు పాల్పడ్డాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో యూనివర్సిటీకి న్యాక్ వస్తున్న సందర్భంలో అభివృద్ధి పేరిట ఏ పనికి కూడా కనీస ఓపెన్ టెండర్లు పిలవకుండా కోట్ల రూపాయల అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. ఆంధ్ర పెత్తనం వద్దని కొట్లాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే ఆంధ్ర భావ జాలం కలిగిన రిటైర్డ్ ప్రొఫెసర్ ను తీసుకొచ్చి రిజిస్ట్రార్ కుర్చీలో కూర్చోబెట్టి మా మీద పెత్తనం చెలాయించేలా చేయడం ఎంతవరకు సమంజసమని కేయూ వీసీ ప్రొఫెసర్ టి.రమేష్ ని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల డైరెక్టర్ గా కొనసాగినప్పుడు విపరీతంగా ఫీజులు పెంచి గ్రామీణ ప్రాంతానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం, మైనారిటీ విద్యార్థుల పైన మోయలేని విధంగా ఫీజుల భారాన్ని మోపి, పేద విద్యార్థులను యూనివర్సిటీ విద్యకు దూరం చేసే కుట్రాలకు తెరలేపాడని అన్నారు. విశ్వవిద్యాలయంలో వివిధ విద్యార్థి సంఘాలు, రీసెర్చ్ స్కాలర్స్ భావజాలపరమైన చర్చలు, సమావేశాలు నిర్వహించుకునే వీలు లేకుండా యూనివర్సిటీ గెస్ట్ హౌస్ తో పాటు వివిధ డిపార్ట్ మెంట్లలోని సెమినార్ హాల్స్ ను తన అదుపులో పెట్టుకొని నిరంకుశంగా వ్యవహరిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రిటైర్డ్ అయిన కాకతీయ యూనివర్సిటీ వీసీ రిజిస్ట్రార్ లను తక్షణమే భర్త రఫ్ చేయాలని, లేకపోతే వివిధ రాష్ట్రాలలోని వివిధ యూనివర్సిటీ విద్యార్థులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థులు, పీడీఎస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహారావు, ఇట్టబోయిన తిరుపతి, ఎంఎస్ఎఫ్, కేయూ ఇంచార్జి వడ్డేపల్లి మధు, దివ్యాంగుల అధ్యక్షుడు సాంబన్న, సంపత్, విష్ణు, సోమరాజు, సురేష్, అనిల్, విష్ణు, జానకిరామ్, విజయ్ పాల్గొన్నారు.

## మెట్టుగుట్టపై ప్రత్యేక పూజలు



**వరంగల్ వాయిస్, మడికొండ :** ఓరుగల్లు మహానగరంలో అతి ప్రాచీనమైన దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి, శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవస్థానాలు ఎంతో విరాజితమైనటువంటి మెట్టుగుట్ట క్షేత్రం, భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చే శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శ్రావణమాసం మాస శివరాత్రి సందర్భంగా శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి వారికి లోక కళ్యాణార్థమై ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అర్చకులు మహన్యాసపూర్వకంగా రుద్రాభిషేకం నిర్వహించి భక్తులచే అభిషేకం చేయించారు. తదుపరి యాగశాలలో రుద్ర హోమం నిర్వహించారు. రామాలయంలో శ్రీ సీతా రామచంద్ర స్వామికి ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శేషు భారతి, చైర్మన్ దువ్వ నవీన్, అర్చకులు రాగిచేడు అభిలాష్ శర్మ, పరాశరం విష్ణువర్ధనాచార్యులు, పారుపల్లి సత్యనారాయణ శర్మ, ధర్మకర్తలు నార్లగిరి కుమారస్వామి, చింతకుంట్ల భూపాల్ రెడ్డి, బుర్ర సంధ్యారాణి, ఓర్సు రాజు, పెద్ది ప్రభాకర్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పలకల పంపిణీ



**వరంగల్ వాయిస్, బయ్యారం :** మండలంలోని బంజరా తండాకు చెందిన తరుణ్, కీర్తిల కుమారుడు చార్విక్ నాయక్ మొదటి జన్మదినం సందర్భంగా బంజార తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పలకలు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెడ్ మాస్టర్ ముత్తిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు మౌల, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఆయా శాంతి, తరుణ్, కీర్తి, చార్విక్ నాయక్, నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు.. బీఆర్ఎస్ పార్టీ పథకాలా.?

### బీజేపీ నేత కుందూరు మహేందర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు, అన్ని కులాలకు అమలు చేస్తున్న బీసీ బంధు పథకాలను ప్రభుత్వ పథకాలుగా పరిగణించకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే పరిగణించే విధంగా పథకాలను అమలు చేయడం ఎంతవరకు సమంజసమని బీజేపీ జిల్లా నాయకుడు కుందూరు మహేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. బుధవారం మహేందర్ రెడ్డి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను బడుగు బలహీన వర్గాలకు నిజమైన అర్హులకు అందే విధంగా ప్రభుత్వం పని చేయకుండా కేవలం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూర్చే విధంగా పనిచేస్తుందని ఆయన ఆరోపించారు. ఇతర పార్టీలలో ఉన్న నాయకులను కార్యకర్తలను ప్రలోభ పెట్టి తమ పార్టీలోకి తీసుకునే విధంగా, వారిని బ్లాక్ మెయిల్ చేసి మా పార్టీలోకి వస్తేనే పథకాలను మీకు అందజేస్తాం.. లేదంటే మీకు పథకాలను వర్తింపజేయమని బ్లాక్ మెయిల్ చేస్తూ వారి పార్టీలోకి వారిని తీసుకోవడం జరుగుతోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని లబ్ధిదారుల ఎంపికలో పూర్తి అధికారాలు అధికారులకు మాత్రమే ఇవ్వాలని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికార పార్టీ మండల అధ్యక్షులు అందించిన లిస్టులు కాకుండా గ్రామాల్లో గ్రామస్థాయిలో నిజమైన సర్వేలు చేసి నిజమైన లబ్ధిదారులకు, గృహలక్ష్మి పథకం కింద దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి గృహ లక్ష్మీ పథకం అందజేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ ఇచ్చిన పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు హామీని నెరవేర్చుకోవాలని లేదంటే ప్రభుత్వంపై మా పోరాటం పెద్ద ఎత్తున ఉంటుందని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## సామాజిక సేవలో అంబటి రాజయ్య



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండలంలోని అశ్వరావుపల్లి గ్రామంలో బుధవారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు అంబటి రాజయ్య గౌడ్ తన తల్లిదండ్రులు ఎల్లమ్మ చంద్రయ్య గౌడ్ ల స్మారకార్థం గ్రామపంచాయతీకి బాడీ ఫ్రీజర్, సిమెంటు బెంచీలు అందజేశారు. దీంతో గ్రామస్తులు ఆయన సేవలను కొనియాడారు. జనగామ శ్రీ సాయి లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యం ప్రతి ఒక్కరికి ఉండాలని గ్రామ సర్పంచ్ తూముకుంట్ల సురేందర్ రెడ్డి అన్నారు. లయన్స్ క్లబ్320 ఆఫ్ గవర్నర్ వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నామాల బుచ్చయ్య గౌడ్, నిమ్మ రాంరెడ్డి, కుర్ర రాజు గౌడ్, రాజమౌళి, లక్ష్మయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండం నరేందర్ రెడ్డి బుధవారం రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, మహదేవపూర్ సర్పంచ్ శ్రీపతి బాపు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం మహిళ ఇంఛార్జి కేదారి గీత, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్, మండల యూత్ అధ్యక్షుడు అలీం ఖాన్, బీఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు కారెంగుల బాపు రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కాళేశ్వరం దేవస్థానం మాజీ చైర్మెన్ పోత వెంకటస్వామి, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కూరతోట రాకేష్, యూత్ అధ్యక్షులు రేవెల్లీ రాజశేఖర్, లడ్డు, నలిమెల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజ స్తంభ పునః ప్రతిష్ఠాపనలో పుట్ట మధు



**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో బుధవారం శ్రీ కాళేశ్వరం ముక్తీశ్వరా స్వామి వారి అనుబంధ ఆలయం శుభానంద దేవి అమ్మవారి ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం





**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి జక్కుల భాను ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం భీమారం చౌరస్తా సర్కిల్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు గడుస్తున్నా విద్యార్థుల ఏ ఒక సమస్య పరిష్కరించలేదని పెండింగ్ లో ఉన్న రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్స్ ను విడుదల చేయకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులను డబ్బులు చెల్లించాలని ఒత్తిడికి గురి చేయడంతో మండల కేంద్రంలో విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయకపోతే పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు చదువుకు దూరమయ్యే పెద్ద ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా కనీస మౌలిక సదుపాయాలు లేని ప్రైవేట్ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి మండలకేంద్రంలో ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధపడతామని హెచ్చరించారు. ఇమ్మడి అఖిల్, ఇల్లందుల నరేష్, దర్శనాల రాకేష్, ముష్కే ప్రవీణ్, ముత్యం పోలు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగల అరెస్టు



## గంజాయితో పట్టుబడిన ఘజియాబాద్ ముఠా
## కేజీల్లో బంగారు, వజ్రాల అభరణాలు, నగదు స్వాధీనం

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అపార్ట్ మెంట్లలో తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకోని చోరీలకు పాల్పడటమే కాకుండా గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న నలుగురు సభ్యుల గల ఘజియాబాద్ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను సీసీఎస్, మట్టెవాడ, సుబేదారి, హనుమకొండ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వీరి నుంచి రెండు కోట్లు విలువ గల సూమారు 2కిలో 380గ్రాముల బంగారు, వజ్రాల అభరణాలు, రూ.5.20 లక్షల విలువ గల గంజాయితో పాటు ఒక పిస్టల్, ఐదు రౌండ్ల బుల్లెట్లు, కారు, నాలుగు సెల్ ఫోన్లు, రెండు వాకీటాకీలు, నాలుగు నకిలీ అధార్ కార్డులు, ఐదువేల రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్బర్ ఖురేషి, తండ్రిపేరు హక్మిస్, వయస్సు 34, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, కపిల్ జాటోవ్, తండ్రిపేరు భరత్ వీర్, వయస్సు 30, మీరట్ జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, మహమ్మద్ షరీఫ్, తండ్రి పేరు షబ్బీర్, వయస్సు 56, ఘజియాబాద్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ఎండీ జాద్ ఖాన్, తండ్రి పేరు మహమ్మద్ షరీఫ్ వయస్సు 25, ఘజియాబాద్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టు కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ వివరాలను వెల్లడిస్తూ ఈ నెల5న వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మట్టేవాడ, హనుమకొండ, సుబేదారి పోలీస్ స్టేషన్ల పరిధిలో అపార్ట్ మెంట్లల్లో తాళం వేసిన ఉన్న ఎనిమిది ఇండ్లను లక్ష్యంగా చేసుకొని పెద్ద మొత్తంలో బంగారు, వెండి అభరణాలతో పాటు నగదు చోరీలు జరిగాయి. ఈ చోరీలపై అప్రమత్తమైన వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసులు వరంగల్ పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు ఈ చోరీలకు పాల్పడిన దొంగలను పట్టుకోనేందుకుగాను డీసీపీ క్రైమ్స్ దాసరి మురళీధర్ నేతృత్వంలో ప్రత్యేక దర్యాప్తు బృందాలు రంగలోకి దిగాయి. ఈ చోరీలపై దర్యాప్తు చేపట్టిన ప్రత్యేక దర్యాప్తు బృందాలు వరంగల్ లో వరుస చోరీలు జరిగిన ముందు రోజున ఆదిలాబాద్, మరుసటి రోజు బెంగూళూర్ లో ఇదే తరహా చోరీలు జరిగినట్లుగా గుర్తించారు. దీంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఆదిలాబాద్, బెంగుళూర్ లో చోరీలు జరిగిన ప్రాంతాల్లో చోరీలకు పాల్పడిన నిందితుల కదలికలకు సంబంధించి సీసీ దృశ్యాలతో పాటు నిందితులు వినియోగించిన కారుకు సంబంధించిన ఫోటోలను వరంగల్ కమిషనరేట్ పోలీసులు సేకరించారు. ఇదే తరహాలో చోరీలు ఏ ఏ రాష్ట్రాల్లో జరిగాయో విచారించిన పోలీసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లా కేంద్రంలో కూడా ఇదే తరహాలో గత మే నెల చోరీలు జరగగా, ఈ చోరీలకు పాల్పడిన నిందితులను కర్నూలు పోలీసులు అరెస్టు చేసి జైలు పంపినట్లు పోలీసుల విచారణలో నిర్ధారణ కావడంతో నిందితులను అరెస్టు చేసిన కర్నూలు నాల్గో పట్టణ ఇన్ స్పెక్టర్ శంకరయ్యతో పాటు స్టేషన్ సిబ్బంది సహకారాన్ని తీసుకోవడంతో పాటు వారిని సైతం ప్రత్యేక దర్యాప్తు బృందంలో నియమించుకున్నారు. దర్యాప్తును వేగం పెంచిన వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలోని టోల్ ప్లాజాలు, సీసీ కెమెరాల దృశ్యాల అధారంగా పోలీసులు తమ వద్ద అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితులను పట్టుకోనేందుకు వేట కొనసాగించారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలోని తెలంగాణ జంక్షన్ వద్ద వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా వస్తున్న వెర్నా కారును ఆపి తనీఖీ చేసే క్రమంలో కారులోని అనుమానితులు తప్పించుకోనేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. ఈ విచారణలో పోలీసులు అరెస్టు చేసిన నిందితులు నలుగురు ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం, ఘజియాబాద్, మీరట్ జిల్లాలకు చెందినవారు. వీరందరూ చెడు వ్యసనాలకు అలవాటు పడి, వీరి జల్సాలకు అవసరమైన డబ్బును సులభంగా సంపాదించాలనే అలోచనతో నిందితులంతా ఒక ముఠాగా ఏర్పడి అపార్ట్ మెంట్లల్లో తాళం వేసి ఉన్న ఇండ్లను లక్ష్యంగా చేసుకోని చోరీలు చేసి పలుమార్లు పోలీసులకు సైతం చిక్కి జైలు జీవితం గడిపారు. జైలు నుంచి విడుదలైన ఈ ముఠా సభ్యులు మరిన్ని చోరీలకు సిద్ధపడ్డారు. ఇందుకోసం వీరు చోరీ అనంతరం సంఘటనా స్థలం నుంచి సులభంగా తప్పించుకోనేందుకు గాను ఒక కారును కొనుగోలు చేశారు. ఈ నెల 3న ఈ ముఠా సభ్యులు కారులో ఢిల్లీ నుంచి బయలుదేరి 4న ఆదిలాబాద్ జిల్లా పట్టణ కేంద్రంలో రెండు అపార్ట్ మెంట్లల్లో తాళం వేసి ఉన్న ఇండ్లల్లో తాళాలు పగులగొట్టి బంగారు, వెండి అభరణాలతో పాటు డబ్బు చోరీ చేశారు. అక్కడితో అగకుండా ఈ అంతర్ రాష్ట్ర ముఠా సభ్యులు కారులో ఈ నెల 5న వరంగల్ నగరానికి చేరుకొని మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు, సుబేదారి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు చోరీలకు పాల్పడ్డారు. నిందితులు చోరీకి పాల్పడే క్రమంలో మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని వద్దిరాజు అపార్ట్మెంట్ లోకి వెళుతున్న క్రమంలో నిందితులను అపార్ట్ మెంట్ వాచ్ మెన్ అడ్డగించి ప్రశ్నించడంతో నిందితులు వాచ్ మెన్ ను పిస్టల్ తో బెదిరింపులకు పాల్పడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో చోరీలకు పాల్పడిన అనంతరం ఈ ముఠా సభ్యులు కారులో బెంగుళూరు పట్టణంలో నాలుగు చోరీలకు పాల్పడి మరోమారు హైదరాబాద్ చేరుకున్న నిందితులు రహస్యంగా చోరీ చేసిన డబ్బుతో జల్సాలు చేశారు. అక్కడితో అగకుండా ఈ ముఠా తమ వద్ద ఉన్న డబ్బుతో గంజాయి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి ఢిల్లీలో ఎక్కువ ధరకు విక్రయించడం కోసం ఈ ముఠా సభ్యులు ములుగు ప్రాంతంలో 104కిలోల గంజాయిని కొనుగోలు చేశారు. నిందితులు చోరీ చేసిన బంగారు అభరణాలు, గంజాయితో తిరిగి ఢిల్లీకి వెళ్లే క్రమంలో సుబేదారి పోలీసులకు చిక్కారు. ఈ ఘజియాబాద్ అంతర్ రాష్ట్ర ముఠా ఇప్పటి వరకు మొత్తం 16చోరీలకు పాల్పడగా రెండు తెలుగు రాష్ట్రాల్లో పది చోరీలకు పాల్పడగా, గతంలోను ఈ ముఠా 30చోరీలకు పాల్పడ్డారు. ఈ అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను పట్టుకోవడంలోప్రతిభ కనబరిచిన క్రైమ్స్ డీసీపీ దాసరి మురళీధర్, క్రైమ్స్ ఏసీపీ మల్లయ్య, మట్టేవాడ, మహిళ పోలీస్ స్టేషన్ -1, సీసీఎస్, హనుమకొండ, సుబేదారి ఇన్ స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సూర్యప్రసాద్, శంకర్ నాయక్, కరుణాకర్, షూకూర్, కర్నూల్ జిల్లా నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ శంకరయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, ఎస్ఐలు విఠల్, కిషోర్, అనిల్, సంపత్ కుమార్, రాజేందర్, బాబురావు, యాదగిరి, ఏఎస్ఐ తిరుపతి, గోపాలరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, రవి, మున్నా, రోషన్ ఆలీ, కర్నూలు జిల్లా కానిస్టేబుళ్లు నాగరాజు, శ్రీనివాసులు, వరంగల్ కమిషనరేట్ కానిస్టేబుళ్లు అలీ, మధు, వంశీ, విశ్వేశ్వర్, శివ, గౌస్ పాషా , కర్నూల్ జిల్లా నాల్గో పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్ శంకరయ్య, సదానందంలను వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.



# మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** మండలంలోని సింగరాజుపల్లి బంజారా గ్రామాల నుంచి బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఏస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లడుతూ పార్టీలో చేరిన వారందరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం సమిష్టిగా పని చేయాలన్నారు. పాలకుర్తి నియోజకవర్ లో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు నోముల సతీష్, జోగు మహేందర్, భూమండ్ల పరుశురాములు, రావుల కృష్ణ, ఎండీ నజీర్, వారాల హరీష్, వారాల నాగేష్, రాపాక నవీన్, రావుల అనిల్, భూమండ్ల సుమన్, జోగు వినోద్ సాయి, రాపాక మధు, రాపాక జగన్, జోగు వీరస్వామి, జోగు చిన్న మహేందర్, కర్రే రమేష్, రాపాక కృష్ణంరాజు, జోగు ఉదయ్, రాపాక శ్యామ్, భూమండ్ల రమేష్, జోగు నరసయ్య, రాపాక మహేందర్ నల్లపు రాజశేఖర్ నోముల రాములు, రాపాక యాక స్వామి, బోయిని మహేష్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు మేకపోతుల నరసింహ గౌడ్, దేవరుప్పుల మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మండల నాయకులు సుందర్ రాంరెడ్డి, బస్వా మల్లేష్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్ రెడ్డి, వైస్ ఎంపీపీ, కత్తుల విజయ్ కుమార్ రెడ్డి, నియోజవర్గ యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు, గ్రామ ఇంచార్జి జోగు సోమనర్సయ్య, మండల యూత్ అధ్యక్షుడు నవీన్ నాయక్, గ్రామ సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్, ఉప సర్పంచ్ కొండ చిన్న బుచ్చిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు అన్నారపు స్వరూప యాదగిరి, మండల నాయకులు కత్తుల సోమిరెడ్డి, మండల నాయకులు నోముల వీరన్న, గ్రామ యూత్ అధ్యక్షుడు అన్నారపు సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ జోగు శివకుమార్, కత్తుల ప్రతీప్ రెడ్డి, మేకపోతుల రవీందర్, రాపాక రోషాలు మేడా రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మడేళేశ్వరయ్య బోనాలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో శ్రీ మడేళేశ్వరయ్య బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మహిళలు ఎంతో భక్తి శ్రద్దలతో డప్పు చప్పుల నడుమ బోనాలు ఎత్తుకొని శ్రీ మడేళేశ్వరయ్యకు, మారెమ్మ, పోచమ్మ తల్లికి దూప దీప నైవేద్యాలతో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల కో కన్వీనర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు, నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీఅధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి(చందు)హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, నడికూడ మండల దళిత బంధు కోఆర్డినేటర్ కోడెపాక కరుణాకర్, చౌటుపర్తి గ్రామ సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి, రజక సంఘ కుల పెద్దలు దురిశెట్టి రాజయ్య, మహేందర్, వెంకటేష్, చంద్రమౌళి, దురిశెట్టి రవి, పోచనపెల్లి చంద్రమౌళి, సంపత్, విజయ్, ఉప్పుల వీరస్వామి, కుమారస్వామి, గొల్లపెల్లి శ్రీనివాస్, సంపత్ మరియు కుల పెద్దలు, ఆడపడుచులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుష్టువ్యాధిపై అవగాహన అవసరం

## డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** కుష్టు వ్యాధి పై ప్రజలకు పూర్తి అవగాహన ఉండాలని, అలా ఉన్నట్లయితే కుష్టు వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి ఎండీటీ బహుళ ఔషధ చికిత్స అందించినట్లైతే కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలన చేయవచ్చని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ వనాకర్ రెడ్డి తెలిపారు. (ఎల్ సీడీసీ)లెప్రసీ కేసు డిటెక్షన్ క్యాంపెన్ లో ఆశా వర్కర్లు, ఏఎన్ ఎంలు గుర్తించిన కుష్టు వ్యాధి అనుమానిత కేసులను బుధవారం డాక్టర్ మానస, వనాకర్ రెడ్డిలు కలిసి 35మందికి పరీక్షలు చేయగా అందులో (6)ఆరుగురి కి వ్యాధి లక్షణాలు ఉన్నట్లు నిర్ధారణ చేసి ఎండీటీ బహుళ ఔషధ చికిత్స అందించారు.

# తెలంగాణ విలీనంపై బీఆర్ఎస్, బీజేపీ నాటకాలు

## సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్న బీజేపీ
## పోరాట వారసులు కమ్యూనిస్టులే
## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి



**వరంగల్ వాయిస్ , వరంగల్ :** తెలంగాణ విలీన దినోత్సవంపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ లు కపట నాటకాలు ఆడుతున్నాయని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. ఈ నెల 11నుంచి 17వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వరంగల్ నగరంలో బుధవారం సీపీఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన, సభ నిర్వహించారు. వరంగల్ శివనగర్ లోని సీపీఐ కార్యాలయం తమ్మెర భవన్ నుంచి రామాలయం వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం రామాలయం ఫంక్షన్ హాల్ లో జరిగిన సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17న విమోచన దినోత్సవం పేరిట బీజేపీ, జాతీయ సమైక్యతా దినం పేరిట బీఆర్ఎస్ పార్టీలు చేపట్టిన కార్యక్రమాలు ప్రజలను మభ్యపెట్టేందుకేనని అన్నారు. తెలంగాణ విలీన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని, ట్యాంక్ బండ్ పై సాయుధ పోరాట యోధుల విగ్రహాలు పెడతామని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట పోరాట చరిత్రను చేర్చుతామని చెప్పిన కేసీఆర్ ఎందుకు ఆ హామీలను నెరవేర్చలేదని ప్రశ్నించారు. మరోవైపు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ నైజాం పై పోరాటాన్ని హిందూ, ముస్లింల గొడవగా చిత్రీకరిస్తున్నదని అన్నారు. నాటి పోరాటంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాత్ర ఏ మాత్రం లేదని, సాయుధ పోరాటానికి వారసులు ఒక్క కమ్యూనిస్టులేనని అన్నారు. భూస్వాములకు, దోపిడీ దారులకు నైజాం సర్కారు అండగా ఉండడం వల్లనే నైజాం సర్కారుపై సాయుధ పోరాటానికి సీపీఐ పిలుపునిచ్చిందన్నారు. ఆ పోరాటంలో తెలంగాణలో పది లక్షల ఎకరాల భూమి పంచబడిందని, వేల గ్రామాలను విముక్తి చేయడం జరిగిందని చెప్పారు. నాటి పోరాటంలో దొడ్డి కొమరయ్య మొదలుకొని నాలుగున్నర వేల మంది వీరులు అమరులయ్యారని, నేడు తెలంగాణలో గ్రామ గ్రామాన నాటి నెత్తుటి ఆనవాళ్ళు ఉన్నాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని బీఆర్ఎస్, బీజేపీలకు తెలంగాణ విలీన దినోత్సవంపై మాట్లాడే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా, పనాస ప్రసాద్, నాయకులు వీరగోని శంకరయ్య, అక్కపెల్లి రమేష్, గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, దండు లక్ష్మణ్, గుంపెల్లి మునీశ్వరుడు, దామెర క్రిష్ణ,కందిక చెన్న కేశవులు, గుండె బద్రి, ఆరేల్లి రవి, కండె నర్సయ్య, టి.రహేలా, జన్ను రవి, జాన్ పాల్, గోవర్ధనా చారి, బూజుగుండ్ల రమేష్, రరికిరాల రమేష్ పాల్గొన్నారు.

# హ్యూమన్ ట్రాఫికింగ్‌పై అవగాహన



**వరంగల్ వాయిస్, మరిపెడ :** మహిళలకు, విద్యార్థినులకు షీటీం అండగా ఉంటుందని మహబూబాబాద్ షీటీం ఎస్ఐ సునందా సూచించారు. బుధవారం ఆమె ఎస్పీ చంద్రమోహన్ ఆదేశానుసారం సీసీఎస్ సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థినులకు హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల రక్షణ, భద్రతకు పోలీసుల శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తోందని, సోషల్ మీడియాలో మహిళలు, విద్యార్థినిలు అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థినిలు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. సమయాన్ని వృథా చేయకుండా ఎంచుకున్న లక్ష్యాల దిశగా నిరంతరం శ్రమించాలన్నారు. ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656935 లేదా క్యూఆర్ కోడ్ చేయాలని సూచించారు. అదే విధంగా వేధింపులకు గురి చేసినా ఫిర్యాదు చేయవచ్చని, అమ్మాయిలు మౌనంగా భరించవద్దని, ధైర్యంగా ముందుకి వచ్చి షీ టీంను సంప్రదించాలన్నారు. యువతి యువకులు సైబర్ క్రైమ్ బారిన పడకుండా, అందరికి సైబర్ క్రైమ్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ రెసిడెన్షియల్ బాలికల హైస్కూల్, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం.సునీత, షీటీం సిబ్బంది ఏఎస్ఐ ఆనందం, ఉమెన్ పీసీ అరుణ, పీసీ రమేష్, ఏహెచ్టీయు డబ్ల్యూపీసీ ఊర్మిళ, భరోసా సిబ్బంది జయశ్రీ, రేణుక, మరిపెడ హెడ్ కానిస్టేబుల్ పి.ఉమా మహేశ్వరరావు, బ్లూ కోర్ట్ పీసీ ముజాఫర్ పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి సత్యవతి

## మచ్చాపూర్‌లో ఎమ్మెల్యే చల్లా పర్యటన



**వరంగల్ వాయిస్, పరకాల :** గీసుగొండ మండలం మచ్చాపూర్ గ్రామంలో బుధవారం స్థానిక ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటించారు. పర్యటనలో భాగంగా రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, రూ.40 లక్షలతో గ్రామంలో నూతనంగా వేసిన సీసీ రోడ్లు, రూ.18కోట్ల 80లక్షలతో మచ్చాపూర్ నుంచి లక్ష్మీపురం వరకు నూతనంగా వేసిన బీటీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం గ్రామంలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 1192 మంది రైతులకు గాను 1కోటి 13లక్షల 50వేల రూపాయల విలువైన నష్టపరిహారం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. గీసుకొండ మండలం ఎలుకుర్తి గ్రామంలో రూ.20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, రూ.60లక్షలతో నిర్మించిన మహిళా భవనాన్ని మంత్రి సత్యవతి రాథోడ్, స్థానిక శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి ఈ సందర్భంగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ ఏడాది మార్చి నెలలో అకాల వర్షాలకు పంట నష్టపోయిన 1023మంది రైతులకు గాను 1 కోటి 30లక్షల రూపాయల విలువ చేసే నష్ట పరిహారం చెక్కులను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు, గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుడు శ్రీహరికి ఘన సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** స్థానిక ఎల్ఐసీ వరంగల్-1 ఉద్యోగి శ్రీ బలభక్తుల శ్రీహరి ఫిబ్రవరి 2023లో హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్రలో జరిగిన నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-23లో తెలంగాణ రాష్ట్ర తరపున 400 మీటర్ హార్డిల్స్ లో స్వర్ణ పతకం, 110మీటర్ల హార్డిల్స్ లో రజత పతకం కైవసం చేసుకున్నారు. ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ ను సాధించారు. గత 30సంవత్సరాల నుంచి శ్రీహరి తాను పనిచేసే ఎల్ఐసీ జాతీయస్థాయి పోటీలలో అనేక పతకాలు కైవసం చేసుకుని ఉత్తమ క్రీడాకారుడిగా రుజువు చేసుకున్నారు. అలాగే ఎల్ఐసీ-సౌత్ సెంట్రల్ జోన్ అథ్లెటిక్స్ పోటీలలో 30సంవత్సరాల నుంచి అనేక పతకాలు సాధిస్తూ సౌత్ సెంట్రల్ జోన్ లో ఇండివిజువల్ ఛాంపియన్షిప్ ను కరీంనగర్ డివిజన్, వరంగల్ డివిజన్ కు అనేక దఫాలు సాధించారు.అలాగే మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్ర, జాతీయస్థాయిలో అనేకమార్లు స్వర్ణ పతకాలు సాధించి అత్యుత్తమ క్రీడాకారుడిగా నిలిచి పేరు గడించారు. ఈ సందర్భంగా వలభక్తుల శ్రీహరి స్థానిక 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్ ని కలవగా వారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో ప్రధాన కార్యదర్శి వేముల వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు యాసీన్, ముల్కరాజు తదితరులు పాల్గొన్నారు.

# 15న బీజేపీ ర్యాలీని విజయవంతం చేయాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ



**వరంగల్ వాయిస్, పరకాల :** ఈ నెల 15న బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో జరుగు బీజేపీ బైక్ ర్యాలీని విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా బీజేపీ అధ్యక్షురాలు రావు పద్మ కోరారు. బుధవారం పరకాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, రతన్ ల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, వరంగల్ పార్లమెంటరీ ప్రభారి మురళీధర్ గౌడ్, పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, గుజ్జ సత్యనారాయణ రావు, కాచం గురు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావు పద్మ మాట్లాడుతూ ఈనెల 15న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రావు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఆ ర్యాలీని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాక మునుపు సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశాలుగా చేయాలని అప్పుడున్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రావడంతోనే ఖాసీం రజ్వీ అనుచరులైన ఎంఐఎం పార్టీలకు భయపడి కేసీఆర్ తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించడం లేదని ఎద్దేవా చేశారు. 15న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకత్వం హైదరాబాద్ నుంచి బయలుదేరి పరకాలకు చేరుకొని అమరవీరుల స్థూపానికి నివాళులర్పిస్తారని తెలిపారు. ఈ సమావేశాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, పూర్ణాచారి, భద్రయ్య, శ్రీరామ్ రెడ్డి, రాజభద్రయ్య, సిరంగి సతీష్, మండల అధ్యక్షులు మార్త భిక్షపతి, గోగుల రాజిరెడ్డి, పుట్టా రవీందర్, బిల్లా రమేష్, జంగిలి నాగరాజు, కుమారస్వామి, జాన్ విక్రమ్, గోదాసి అశ్విన్, ఎర్రం రామన్న, రాజుల నిరంజన్, కుక్కల విజయ్, ప్రవీణ్ కుమార్, మెంతుల సురేష్, వరప్రసాద్, ఎరుకల దివాకర్, రేవంత్ సిద్దు, సుధీర్, సాయికుమార్, పాలకుర్తి తిరుపతి పాల్గొన్నారు.

# శ్వేతార్కలో గణపతి నవరాత్రి కల్యాణోత్సవ వేడుకలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ జక్కుల



**వరంగల్ వాయిస్, కాజీపేట :** హనుమకొండ జిల్లా, కాజీపేట పట్టణం, 62వ డివిజన్ లో గల స్వయంభు శ్వేతార్క మూలగణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 2023 గణపతి నవరాత్రోత్సవ కళ్యాణోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఐనవోలు అనంత మల్లయ్య సిద్ధాంతి శర్మ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ జోషి మల్లికార్జున శర్మ , గజవాడ అనంతాచార్యులు పాల్గొని స్వామి వారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు బ్రహ్మశ్రీ అయినవోలు సాయి కృష్ణ శర్మ, కందికొట శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గణపతి సహస్రనామ స్తోత్ర పారాయణ జరిపారు. అనంతరం త్రిగుల్ల శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో గణేష పురాణం పారాయణం చేశారు. బ్రహ్మశ్రీ అయినవోలు రాధాకృష్ణశర్మ ఆధ్వర్యంలో వేద పండితులు అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం స్వామివారికి సప్త వర్ణములచే, పంచామృతములచే 108లీటర్ల పాలతో అభిషేకం చేశారు. అనంతరం స్థానిక 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ జ్యోతి ప్రజ్వలన చేయగా వేద పండితులు గణపతి పూజ, పుణ్యాహవాచనం, గోపూజ, పంచగవ్య ప్రాసన, సర్వతోభద్ర ప్రతిష్ఠ, దేవతా పూజలు నిర్వహించి రుద్ర సంపుటీకరణ హెూమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రవీందర్ యాదవ్ మాట్లాడుతూ ఎక్కడా చేయని రీతిలో శ్వేతార్క ఆలయంలో 16రోజులపాటు ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని, ఇక్కడ జరుపబడే కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ నవరాత్రి ఉత్సవ కార్యక్రమంలో ఇంచార్జి తుమ్మ శ్రీనివాస్, దేవాలయ కార్యకర్తలు ఉమాదేవి, రజిత శోభారాణి, రాధ, జయమ్మ, భాగ్యమ్మ ,సుజాత ,సరోజ,కవిత, శ్రీనమ్మ, రమాదేవి భాస్కర్ రావు, దేవాలయ మేనేజర్ లక్క రవి, దుర్గం సుధీర్, వి.శ్రీనివాస్, పీఆర్ఓ మణిదీప్, శ్రీనివాసరావు, పద్మ, దీక్ష స్వాములు చందు, సాయి తేజ, సదానందం పాల్గొన్నారు.

# ప్రభాస్ స్పిరిట్‌పై అభిమానుల ఆశలు



బాహుబలి-2 హిట్ తర్వాత ఏ మాత్రం గ్యాప్ తీసుకోకుండా ఒకేసారి మూడు, నాలుగు సినిమాలు చేసినా ప్రభాస్‌కు ఎక్కడా హిట్ దొరకలేదు. ఇక రాధేశ్యామ్ సినిమా ప్రభాస్ కెరీర్‌లో అత్యధిక నష్టాలు తెచ్చిపెట్టిన సినిమాగా వరస్ట్ రికార్డు క్రియేట్ చేసింది. ఇక ఎన్నో వాయిదాల తర్వాత ఈ ఏడాది రిలీజైన ఆదిపురుష్ సినిమాకు ట్రోల్స్‌లో ఎన్ని రకాలుంటాయో అన్ని వాడేవారు నెటిజన్లు. రామాయణం కథను కించపరిచాడని కామెంట్స్ చేశారు. ఇక ప్రస్తుతం ప్రభాస్ ఆశలన్నీ సలార్ పైనే ఉన్నాయి. బాహుబలి తర్వాత ప్రభాస్‌కు ఆ రేంజ్ హిట్టు సలారే తెచ్చిపెడుతుందని అందరూ ధీమాగా ఉన్నారు. అయితే అనూహ్యంగా సలార్ కూడా పోస్ట్ పోన్ అయింది. ఇప్పటివరకు ఈ సినిమా రిలీజ్ డేట్‌పై క్లారిటీ లేదు. దీనితో పాటుగా ప్రభాస్.. కల్కి, మారుతితో హార్రర్ సినిమా చేస్తున్నాడు. ఇవి రెండు ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్నాయి. కాగా ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు సగటు ఆడియెన్ సైతం అమితాసక్తితో చూస్తున్న ప్రాజెక్ట్ స్పిరిట్. సందీప్ రెడ్డి దర్శకత్వం వహించబోతున్న ఈ సినిమాపై జనాల్లో మాములు అంచనాల్లేవు. పైగా ఈ సినిమాలో ప్రభాస్ తొలిసారి పోలిస్ గెటప్ వేయనున్నాడు. మాములుగానే సందీప్ రెడ్డి తన సినిమాల్లో హీరోల క్యారెక్టర్‌ను యాంగర్ టోన్‌లో రాసుకుంటుంటాడు. అంటే వీళ్లకు కోపం ముక్కుమీదే ఉంటుంది. అలాంటిది పోలిసు పాత్రలో ఇంకేంత యాంగర్‌గా చూపించబోతున్నాడో అని అప్పుడు డార్లింగ్ ఫ్యాన్స్ ఊహల్లోకి తేలిపోతున్నారు. ప్రస్తుతం సందీప్‌తో యానిమల్ సినిమా చేస్తున్నాడు. డిసెంబర్ 1న రిలీజ్ కాబోతున్న ఈ సినిమాపై నార్త్ సహా సౌత్ ఆడియెన్స్‌లో కూడా మంచి హైపే నెలకొంది. ఇక ఈ సినిమా పూర్తవ్వగానే సందీప్ రెడ్డి స్పిరిట్ ప్రీ ప్రొడక్షన్ పనులు స్టార్ట్ చేయబోతున్నాడట. ఇక ఈ సినిమా షూటింగ్‌ను వచ్చే ఏడాది జూన్ నుంచి ప్రారంభించబోతున్నట్లు చిత్ర నిర్మాత భూషణ్ కుమార్ వెల్లడించాడు. ఈ వార్తతో ప్రభాస్ ఫ్యాన్స్ సంబురాలు చేసుకుంటున్నారు.

# మహేశ్‌కు హిట్ అందిస్తా ..



సూపర్ స్టార్ మహేష్ కు హిట్టు బాకీ ఉన్నానని తమిళ దర్శకుడు, నటుడు ఎస్.జె సూర్య అన్నారు. విశాల్ హీరోగా ఆధిక్ డైరెక్షన్ లో తెరకెక్కిన మార్క్ ఆంటోని సినిమాలో ఎస్.జె సూర్య నటించారు. సినిమాలో విశాల్ కు ఈక్వల్ గా ఆయన పాత్ర ఉంటుందని తెలుస్తుంది. ఈ సినిమాను తెలుగులో కూడా రిలీజ్ చేస్తున్నారు. తెలుగు ప్రమోషన్స్ లో భాగంగా ఏర్పాటు చేసిన ఈవెంట్ లో ఎస్.జె సూర్య స్పీచ్ తెలుగు ఆడియన్స్ ను అలరించింది. తమిళంలో అజిత్, విజయ్ లాంటి స్టార్స్ కు హిట్ ఇచ్చానని ఇక్కడ పవన్ తో ఖుషి చేశానని మహేష్ తో నాని చేశా కానీ అది ఆశించిన విజయాన్ని అందుకోలేదు. మహేష్ కు హిట్ బాకీ ఉన్నానని అన్నారు ఎస్.జె సూర్య. 2004 లో మహేష్ హీరోగా ఎస్.జె సూర్య డైరెక్షన్ లో నాని సినిమా వచ్చింది. ఆ సినిమా ప్రయోగాత్మకంగా వచ్చినా కమర్షియల్ గా వర్క్ అవుట్ కాలేదు. మహేష్ సోదరి మంజుల ఆ మూవీ నిర్మించారు. ఆ సినిమా తర్వాత మహేష్ నటించిన స్పైడర్ సినిమాలో ఎస్.జె సూర్య విలన్ గా నటించారు. అయితే తెలుగులో మళ్లీ డైరెక్షన్ చేస్తే మహేష్ తో సినిమా చేస్తానని ఆయనకు హిట్ ఇవ్వాలని ఉందని అన్నారు సూర్య. అయితే మహేష్ కి హిట్ ఇస్తానని ఎస్.జె సూర్య కామెంట్స్ తో సూపర్ స్టార్ ఫ్యాన్స్ ఖుషిగా ఉన్నారు. మహేష్ తో సినిమా చేయాలని సూర్యకి ఉన్నా అది ఇప్పుడప్పుడే కుదిరే పని కాదని చెప్పొచ్చు. ఆల్రెడీ గుంటూరు కారం తర్వాత రాజమౌళి సినిమా ఫిక్స్ చేసుకున్న మహేష్ ఆ సినిమా కోసం ఎలా లేదన్నా రెండు మూడేళ్లు రాసిచ్చేయాల్సిందే.




## రూల్స్ రంజన్ మరోమారు వాయిదా



ప్రముఖ నిర్మాత ఏఎం రత్నం సమర్పణలో వస్తున్న చిత్రం 'రూల్స్ రంజన్' మరోమారు విడుదల వాయిదా పడింది.ఇందులో కిరణ్ అబ్బవరం, నేహా శెట్టి జంటగా నటిస్తుండగా, రత్నంకృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అమ్రిష్ గణెళిష్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా లోంచి 'సమ్మోహనుడా...' అనే పాట ఇప్పటికే చాలా వైరల్ అయింది, చాలామంది ఈ పాటని రీల్స్ కూడా చేసి అభినయిస్తున్నారు. ఈ సినిమా ముందుగా అనుకున్న ప్రకారం ఈనెల 28న విడుదల కావాల్సి వుంది, కానీ ఇప్పుడు చిత్ర నిర్వాహకులు కొత్త తేదీని ప్రకటించారు. ఈ సినిమా ట్రైలర్ కూడా ఈమధ్యనే విడుదలైంది, ఇది ఒక వినోదంతో కూడిన సినిమాగా వస్తోందని అర్థం అయింది. ఇప్పుడు కొత్త తేదీ ప్రకారం ఈ చిత్రం ను అక్టోబర్ 6న థియేటర్లలో భారీ స్థాయిలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా నిర్మాతలు తెలిపారు . ఈ మేరకు ఒక ప్రచార చిత్రాన్ని కూడా విడుదల చేసింది చిత్ర బృందం.ఈ నెల 28న రామ్ పోతినేని 'స్కంద' ఖజీనిటజీ విడుదలవుతోంది, అలాగే శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో వస్తున్న 'పెదకాపు 1 కూడా ఈనెల 29న వస్తోంది. రాఘవ లారెన్స్ , కంగనా రనౌత్ లు నటిస్తున్న పి వాసు దర్శకత్వంలో వస్తున్న 'చంద్రముఖి 2' కూడా 28నే విడుదలవుతోంది. ఇంకో రెండు చిన్న సినిమాలు కూడా వున్నాయి, ఇలా చాలా సినిమాలు ఉండటంతో 'రూల్స్ రంజాన్' నిర్వాహకులు అక్టోబర్ 6 సరైన తేదీగా నిర్ణయించుకొని అప్పుడు విడుదల చేస్తున్నారని తెలిసింది.

## ఆకట్టుకుంటున్న
# కోట బొమ్మాళి పాట

మలయాళంలో విజయవంతమైన 'నాయాట్టు' చిత్రం తెలుగులో 'కోట బొమ్మాళి' పేరుతో రీమేక్ అవుతున్నది. శ్రీకాంత్, వరలక్ష్మి శరత్‌కుమార్, రాహుల్ విజయ్, శివానీ రాజశేఖర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. తేజ మార్ని దర్శకుడు. బన్నీ వాసు, విద్య కొప్పినీడి నిర్మాతలు. ఈ సినిమాలోని శ్రీకాకుళం జానపద శైలిలో సాగిన 'లింగి లింగి లింగిడి' అనే తొలి గీతాన్ని సోమవారం విడుదల చేశారు. రేలారే ఫేమ్ పి.రఘు సాహిత్యాన్ని అందించడంతో పాటు ఆలపించారు. రాహుల్ విజయ్, శివాని నృత్యం ఈ పాటకు ప్రధానాకర్షణగా నిలిచింది.







# అక్రమాలపై ఉన్న సోయి అభివృద్ధిపై లేదు

## మేయర్, బీజేపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం

## కౌన్సిల్ బహిష్కరణ, ధర్నా

**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులకు కబ్జాలపై ఉన్న సోయి అభివృద్ధిపై లేదంటూ బీజేపీ కార్పొరేటర్లు మేయర్ గుండు సుధారాణిని నిలదీశారు. ప్రజాప్రతినిధుల మధ్య సఖ్యత లేక గ్రేటర్ లో అభివృద్ధి కుంటుంపడిందని ఆరోపించారు. రోడ్లు, నాలాలు కబ్జాకు గురవుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు దగ్గరుండి వత్తాసు పలుకుతున్నారంటూ మండి పడ్డారు. హరితహారం, శానిటేషన్, మలేరియా, ఆరోగ్య విభాగం, టౌన్ ప్లానింగ్, ఇలా ప్రతీ విభాగంలో అక్రమాలే రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. ఏ అభివృద్ధి కార్యక్రమం తీసుకున్నా ముందుగా అవినీతితోనే మొదలవుతుందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అధికారులు, పాలకులు ఇష్టా రాజ్యంగా వ్యవహారిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వలేని పరిస్థితిలో కార్పొరేషన్ ఉందన్నారు. సమాచారం హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్నా ఆడిట్ వివరాలు ఇవ్వడంలేదంటే ఏమేరకు అక్రమాలు జరుగుతున్నాయో అర్థం అవుతోందని నిలదీశారు. కేంద్రం ఇచ్చిన నిధులను సైతం రాష్ట్ర ప్రభుత్వం, కార్పొరేషన్ అధికారులు సద్వినియోగం చేసుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. నగరంలో జరిగిన మేజర్ పనులకు కేంద్ర ప్రభుత్వమే నిధులు మంజూరు చేస్తున్న విషయాన్ని మరువరాదంటూ సూచించారు. దీంతో మేయర్, బీజేపీ కార్పొరేటర్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఆగ్రహించిన కార్పొరేటర్లు కౌన్సిల్ ను భహిష్కరించారు. కార్యాలయం మెట్లమీద కూర్చుండి నిరసన, ధర్నా చేశారు. మురికి కూపంగా మారిన నగరంలో వెంటనే అభివృద్ధి పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు బీజేపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో నగర పాలక సంస్థ కార్యాలయానికి చేరుకోవడంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు వారిని బలవంతంగా అక్కడి నుంచి తొలగించారు.



### కాంగ్రెస్ కార్పొరేటర్లు బైకాట్..

సమస్యలపై స్పందించని పాలకవర్గం, అధికారుల తీరును నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ లు కౌన్సిల్ సమావేశం నంచి బైకాట్ చేశారు. 62,63డివిజన్ లలో సమస్యలు పేరుకుపోయినా పట్టించుకునే వారే కరువయ్యారని ఆరోపించారు. ఈ సందర్భంగా 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి, 5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ ఆగిపోయాయని ఆరోపించారు. అభివృద్ధి పనులుకూడా సకాలంలో పూర్తి కావడంలేదన్నారు. మొన్న కురిసిన వర్షాలకు వరదలు వచ్చి లోతట్టు ప్రాంతాలు మునిగి ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వారికి నష్టపరిహారం ఇవ్వలేదని ఆగ్రహించారు. నగర ప్రజలకు వారానికి ఒక్కసారి కూడా నీళ్లు ఇవ్వలేని పరిస్థితి ఉందని, అన్ని డివిజన్లను చిన్నచూపు చూస్తూ ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడం, ఎలాంటి నిధులు కేటాయించకపోవడం, ప్రజాభివృద్ధిని అడ్డుకోవడం, మౌలిక సదుపాయాలను కల్పించడంలో విఫలం కావడం, ప్రజా సమస్యలను పట్టించుకోని మేయర్ మొండివైఖరి నశించాలంటూ నినాదాలు చేశారు.



# రూ.4,500 కోట్లతో అభివృద్ధి

## సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సూచనతో ముంపు నివారణ చర్యలు

## మేయర్ గుండు సుధారాణి

## సాదాసీదాగా బల్దియా కౌన్సిల్ సమావేశం

**వరంగల్ వాయిస్, వరంగల్ :** గ్రేటర్ వరంగల్ చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా గత తొమ్మిది సంవత్సరాల్లో పలు పథకాల క్రింద రూ.4,500 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని నగర మేయర్ గుండు సుధారాణి ప్రకటించారు. ముఖ్యమంత్రి కె.చంద్ర శేఖర్ రావు, పురపాలక శాఖ మంత్రి కేటీ రామారావు సూచన మేరకు మహా నగరం ముంపు నివారణ చర్యల్లో భాగంగా హైదరాబాద్ ఎస్ ఎన్ డీపీ తరహా జీడబ్ల్యూఎంసీలో నాలల అభివృద్ధి చేపట్టామని ఆమె వెల్లడించారు. వరంగల్ మహా నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ జీఓ నెంబరు 65 ప్రకారం వెజ్, నాన్ వెజ్ మార్కెట్లు, వైకుంఠధామల ఏర్పాటుకు అదనంగా నిధుల మంజూరుకు ఉత్తర్వులు జారీ చేసిన మంత్రి కేటీఆర్ కు మేయర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వరదలతో దెబ్బతిన్న ప్రాంతాల్లో మరమ్మతుల కోసం మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన రూ.250 కోట్లతో చేపట్టనున్న పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు. గత రెండు నెలల్లో గ్రేటర్ పరిధిలో రూ.250 కోట్ల పై చిలుకు పనులకు శంఖుస్థాపనలు చేశామన్నారు.



మాజీ కార్పొరేటర్ మెడకట్ల సారంగపాణి, మలేరియా కార్మికుడు ఎర్ర రాజు, పారిశుద్ధ్య కార్మికుడు మైదం జనార్ధన్ మరణాల పట్ల కౌన్సిల్ సంతాపం ప్రకటించి రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ప్రవేశ పెట్టిన తొమ్మది ఎజెండా అంశములను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో బల్దియా కమిషనర్ షేక్ రిజ్వానా బాషా, డిప్యూటీ మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పొరేటర్లు, బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, ఎన్ పీడీసీఎల్ అధికారులు పాల్గొన్నారు.

# డార్టర్ రాజేంద్రప్రసాద్‌కు సన్మానం



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుస్మాన్ భారత్ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బుధవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేశాయిపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ అశ్విని తనాజీ వాకాడే హాజరయ్యారు. ఈ సందర్భంగా టీబీ రోగులకు న్యూట్రీషన్ సపోర్ట్ చేసిన నిక్షాయ్ మిత్రలు డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, శైలజను శాలువాతో సత్కరించి సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ సుధార్ సింగ్, స్థానిక వైద్యాధికారి డాక్టర్ భారత్, డిప్యూటీ డీఎంహెచ్ ఓ గోపాల్ రావ్, ప్రకాష్, ఐసీడీఎస్, సీడీపీఓ విశ్వజ, పీహెచ్ ఎం కొర్నేలు, బ్రెకింగ్ ద బ్యారియర్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ప్రభాకర్, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమావేశాల్లోనే బీసీ బిల్లు పెట్టాలి

## బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** సెప్టెంబర్ 18 నుంచి నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లోనే బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపచేయాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశ జనాభాలో 56 శాతానికి పైగా ఉన్న బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ లేనందువలన పార్లమెంట్, శాసనసభల్లో ప్రాతినిథ్యం అంతంత మాత్రంగానే ఉంటుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. లేకుంటే రాబోవు ఎన్నికల్లో పాలకులకు బీసీలు తగిన గుణపాఠం చెప్తారని వెంకట్రాములు హెచ్చరించారు.

# మట్టి మనుషుల్ని విప్లవ వీరులుగా తీర్చిదిద్దింది..

## తెలంగాణ సాయుధ పోరాటమే

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి

**వరంగల్ వాయిస్, హసన్ పర్తి :** దేశంలో ఒకవైపు స్వాతంత్ర పోరాటం జరుగుతుండగా తెలంగాణ రాష్ట్రంలో నిజాం నవాబు రాక్షస పాలనకు వ్యతిరేకంగా, దొరల పెత్తందారుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ మట్టి మనుషుల్ని విప్లవ వీరులుగా తీర్చిదిద్దిన వీరోచిత పోరాటమే వీర తెలంగాణ సాయుధ పోరాటం అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి అన్నారు. బుధవారం హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ గ్రామంలో మెట్టు శ్యాంసుందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 75 వ వార్షికోత్సవ సభకు ఆమె ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు నేదునూరి రాజమౌళి, మండల సహాయ కార్యదర్శి రేణిగుంట్ల రాజయ్య, తిరుపతి, రేణిగుంట్ల దుర్గాప్రసాద్, ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, కొత్తగట్టు శ్యాంసుందర్, దొమ్మాటి ప్రవీణ్ కుమార్, భారత్ బచావో ఉద్యమ నాయకులు గోపు బుచ్చిరెడ్డి, గోపరాజు భద్రయ్య, వడ్లూరి సుధాకర్, ఎర్ర నాగరాజు, నేదునూరి రవికుమార్ నేదునూరి లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, రేణిగుంట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె విరమణ



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎన్.హెచ్.ఎమ్. స్కీంలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గత 13 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన సమ్మెను తాత్కాలికంగా విరమించారు. డీహెచ్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావు, ఎన్.హెచ్.ఎమ్. ఏఐటీయూసీ సంఘం రాష్ట్ర నాయకులతో జరిగిన చర్చల్లో ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో సమ్మె విరమించినట్లు ఎన్.హెచ్.ఎం. ఎంప్లాయిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా వెల్లడించారు. ఈ మేరకు వరంగల్, హనుమకొండ డీఎంహెచ్ ఓలకు సమ్మె విరమణ పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్ ఓ సుధార్ సింగ్, డీఐఓ డాక్టర్ మధుసూదన్, ఎన్.హెచ్.ఎం వరంగల్ జిల్లా నాయకులు నూకల అంజి, ఆచంట అభిషేక్, కె..శోభారాణి, ఎం.డీ.రజియా, ప్రవీణ్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీబాద్రి వేణు, పి..దిలీప్ కుమార్, ఓ.సందీప్ కుమార్ పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com